# ఔచిత్యమ్

అంతర్జాల తెలుగు పరిశోధన మాసపత్రిక

www.auchithyam.com UGC-CARE listed Journal (ISSN: 2583-4797)


## పరిశోధనవ్యాసరచనలో అనుసరించవలసిన పద్ధతులు - సూచనలు

- నమూనా వ్యాసం (Template) దిగుమతి చేసుకోగలరు
- పరిశోధనవ్యాసాన్ని సమర్పించాల్సిన లింక్: ఇక్కడనొక్కండి
- యూనికోడ్ ఫాంటుతో, 'ఎమ్మెస్ వర్డ్'లో తయారు చేసిన మీ పరిశోధనవ్యాసాన్ని పై లింక్ లో కాపీ / పేస్ట్ విధానం ద్వారా సమర్పించాలి
- ఇతర ఫాంట్/ఫార్మేట్లలో పంపే వ్యాసాలను స్వీకరించలేము

### వ్యాససంగ్రహం - Abstract: (200 పదాలకు మించకుండా)

1. వ్యాససంగ్రహం: 1) రెండు-మూడు వాక్యాల పరిచయం, 2) వ్యాసరచన ముఖ్యోద్దేశం, 3) పరిశోధన ఊహా ప్రణాళిక, 4) అనుసరించిన పరిశోధన పద్ధతులు, 5) ఆశించే ఫలితాలతో కూడిన ముగింపు
2. Keywords: [కనీసం 5 పదాలు] (ఉదా: భాష, సాహిత్యం, ప్రకియలు, శతకం, నీతులు, విశ్లేషణ, అనువాదం, కవిపేరు, పాత్రచిత్రణ.)

### పూర్తి పరిశోధనవ్యాసం (కనీసం 8-10 పేజీలకు తగ్గకుండా)

1. ఉపోద్ఘాతం: ఒకటి లేదా రెండు పేరాలలో పరిశోధన వ్యాస ముఖ్య ఉద్దేశాన్ని ఉపోద్ఘాతంగా పేర్కొనాలి. కవి/రచయిత పరిచయం, పరిశోధనాంశానికి సంబంధించిన పరిచయవాక్యాలను వ్రాయవచ్చును. పూర్వపరిశోధనలకు సంబంధించిన అంశాలను సంక్షిప్తంగా చర్చించవచ్చును.
2. విషయం:
   - పరిశోధనవిలువలుండాలి. సొంతంగా రాసినదై ఉండాలి. యథాతథంగా పుస్తకాలు, ఇంటర్నెట్ నుండి గ్రహించకూడదు.
   - కొన్ని విభాగాలుగా విభజించుకుని, ఆయా విభాగాలకు అనుగుణమైన ఉపశీర్షికలు (సైడ్ హెడ్డింగ్స్) పొందుపరచాలి.
   - ఎంచుకున్న పరిశోధన సామగ్రి (పుస్తకాల) నుండి పద్యం, కవిత, గేయం, కీర్తన, కథ, నవల, నాటకభాగాలు మొదలైన ఉల్లేఖాలను (references) అనుకరణ చిహ్నాల (" ") తో తప్పక ఉటంకించాలి. ఈ ఉటంకింపుల ప్రక్కనే బ్రాకెట్లో తప్పకుండా వాటికి తగిన సూచికలను సంక్షిప్తాక్షరాలలో పొందుపరచాలి. (ఉదా. ఆం.మ.భార.ఆది. ఆశ్వా. 3 ప. 112)
   - పేర్కొన్న ప్రతి పద్యం, కవిత, గేయ, వచన భాగాలను చక్కగా, పరిశోధన ధ్యేయం దృష్ట్యా విశ్లేషించాలి.
3. ముగింపు: పరిశోధనలో వెలువడిన ఫలితాలను విశ్లేషణాత్మకంగా 'ముగింపు' అన్న శీర్షిక క్రింద పేర్కొనాలి. కవి ఆత్మీయత, శైలి, ఆకర్షణీయాంశాలు, వెలువడిన క్రొత్త విషయాలు, రచన సామాజిక ప్రయోజనం, భాషాసాహిత్యాలకు పరిపుష్టిని చేకూర్చే కావ్య, వ్యాకరణ, అలంకారాది అంశాలు, ప్రత్యేకతలు మొదలైనవి రెండు-మూడు పేరాలుగా ముగింపులో పేర్కొనవచ్చు.
4. పాదసూచికలు: వ్యాసంలో "" చిహ్నాల మధ్య పేర్కొన్న ఉల్లేఖాలకు - రచయిత పేరు, గ్రంథం, పుట సంఖ్యలను - పక్కనే బ్రాకెట్లలో పేర్కొనవచ్చు **లేదా** ముగింపు తరువాత పాదసూచికల్లో 1,2,3... అని వరుసగా పొందుపరచాలి.
5. ఉపయుక్తగ్రంథసూచి: ముగింపు తరువాత **ఆధారగ్రంథాలన్నింటికీ** ఉపయుక్తగ్రంథసూచిని తప్పక పొందుపరచాలి. **(రచయితపేరు, ఇంటిపేరు. (ప్రచురణ సంవత్సరం). గ్రంథం పేరు, ప్రచురణసంస్థ, ప్రచురణ స్థలం.)** సంకలనగ్రంథాలకు సంపాదకుడి పేరు పేర్కొనాలి. పత్రికావ్యాసాలు, బ్లాగ్, వెబ్సైట్లకు పూర్తివివరాలు తెలపాలి. **ఉదా:**
   1. కృష్ణదేశికాచార్యులు, తిరుమల. (2013). *కావ్యనందనం*, రెండవసంపుటం, పాలపిట్ట బుక్స్, హైదరాబాదు.
   2. నారాయణరెడ్డి, సి. (2001). *ఆధునికాంధ్రకవిత్వము, సంప్రదాయములు; ప్రయోగములు*, విశ్వంభర విజయ్ పబ్లికేషన్స్, హైదరాబాద్.

మరింత అవగాహనకు: జయప్రకాష్, ఎస్. (2003). *పరిశోధన విధానం*, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్ గ్రంథాన్ని సంప్రదించగలరు

**(సూచనలు పాటించని / పరిశోధనవిలువలు లేని/ పుస్తకాలు, ఇంటర్నెట్ నుండి యథాతథంగా రాసే వ్యాసాలు తిరస్కరించబడతాయి)**

AUCHITHYAM

ఔచిత్యమ్

అంతర్జాల తెలుగు పరిశోధన మాసపత్రిక

[UGC- CARE Listed Journal | ISSN: 2583-4797]

**పరిశోధకమిత్రులకు మనవి.!**

“ఔచిత్యమ్” పరిశోధనమాసపత్రికలో ప్రచురణకు చాలా వ్యాసాలు వస్తున్నాయి. సంతోషం. ఈ వ్యాసాల సమీక్ష, రెండు-మూడు సవరణలు జరిగిన తరువాతనే ప్రచురణకు స్వీకరిస్తున్నామన్న సంగతి అందరికీ తెలిసినదే.

పరిశోధనలో నాణ్యత, శాస్త్రీయతలకే ప్రాధాన్యం. అధ్యయనబలం, పరిశీలన, అభ్యాసం, అనుభవం వంటివి వీటి సాధనకు ఎంతో ముఖ్యం. అందుచేత, ఈ రంగంలో తొలి అడుగులు వేస్తూ మొదటిసారి వ్యాసాన్ని రాసి పంపదల్చుకున్న పరిశోధకవిద్యార్థులు ఈ క్రింది సూచనలన్నీ తప్పకుండా పాటిస్తారని ఆకాంక్షిస్తున్నాము.

## పరిశోధకవిద్యార్థులు గమనించాల్సిన అంశాలు:

- వ్యాసరచనకోసం కనీసం రెండు-మూడు నెలలు కేటాయించాలి.
- ముందుగా తగిన భాషాసాహిత్యవిమర్శగ్రంథాలను అధ్యయనం చేసి ఉండాలి. (Literature Review)
- పరిశోధనకు అవసరమైన ప్రాథమికగ్రంథాలను సేకరించి క్షుణ్ణంగా పరిశీలించాలి. (విషయసేకరణ Primary & Secondary Data Collection)
- సైద్ధాంతిక, విశ్లేషణాత్మక, అన్వయాత్మకాల వంటి పరిశోధన పద్ధతులలో తగిన దానిని ఎన్నుకొని, చక్కగా ఊహాప్రతిపాదన (Hypothesis) సిద్ధం చేసుకోవాలి.
- వ్యాససంగ్రహం,కీలకపదాలు, ఉపోద్ఘాతం/ప్రవేశిక, ఉపశీర్షికలు, విశ్లేషణలు, ఉపసంహారం వంటి విభాగాలతో వ్యాసరచనాప్రణాళికను తయారుచేసుకోవాలి.
- ఎంచుకున్న అంశంపై ఇతరుల పుస్తకాలు, విమర్శలు, పత్రికారచనలు మొ. సేకరించి, చదివి ఆకలింపు చేసుకోవాలి. ఉపయుక్తభాగాలను వ్యాసంలో సందర్భానుసారంగా జోడించాలి. పాదసూచికల్లో వివరాలు తెలపాలి.

- పూర్వపరిశోధనల (Previous-Studies) గురించి తప్పకుండా తెలుసుకుని, హేతు-బద్ధంగా, రాగద్వేషాలకతీతంగా వాటి సారాన్ని పరిశోధనవ్యాసంలో పొందుపరచాలి. సూచికల్లో పేర్కొనాలి.
- ఆధారవిషయాలను అనుసరించి చక్కని స్వయం విశ్లేషణ (Analysis) ఉండాలి. సమర్థన, ఖండనలు - సాధికారికంగా చెయ్యాలి.
- క్షేత్రపర్యటనలు, ఇంటర్వ్యూలు, సర్వేలు పరిశోధనలో ఎంతో ఉపకరిస్తాయి. తేదీలు, వ్యక్తుల వివరాలు, సేకరించిన సమాచారాన్ని అవసరమైనంతమేరకు వ్యాసంలో పొందుపరిచాలి. సూచికల్లో రాయాలి.
- ఉపయుక్తగ్రంథసూచిలో పుస్తకాలు, సంకలనగ్రంథాలు, పత్రికలు, ప్రత్యేకసంచికలు, ఇంటర్వ్యూలు, నిఘంటువులు, తాళపత్రాలు, శాసనాలు, ఆడియో / వీడియో రికార్డింగులు, వెబ్సైట్ లేదా బ్లాగ్ వంటి వాటి యజమానుల, కర్తల వివరాలతో పాటు వాటి లింకులను కూడా పరిశోధన పద్ధతులను అనుసరిస్తూ పొందుపరచాలి.
- రాతప్రతులను Unicode ఫాంట్ వాడుతూ DTP చేసుకుని, కొన్ని రోజుల విరామంతో చదువుతూ, వాక్యనిర్మాణాలు సవరిస్తూ, అక్షరదోషాలను పరిహరించుకోవాలి.
- ఇద్దరు, ముగ్గురు తోటి పరిశోధకులకు, మిత్రులకు, పర్యవేక్షకులకు వ్యాసాన్ని చూపించి వారి అభిప్రాయాన్ని తెలుసుకోవాలి.
- చివరిగా అవసరమైన మార్పులు చేర్పులు చేసిన తరువాతే ఆ శుద్ధప్రతిని పరిశోధనవ్యాసంగా ప్రచురణకు పంపాలి.

## ముఖ్యగమనిక:

ఇక మీదట "ఔచిత్యమ్" రీసెర్చిజర్నల్లో ప్రచురణకు వ్యాసాలను పంపదల్చుకునే "పరిశోధకవిద్యార్థులు" మీ "పర్యవేక్షకుల" నుండి, మీకృషిని నిర్ధారించే పత్రాన్ని [Letter of Support] కూడా తప్పనిసరిగా వ్యాసంతోపాటు సమర్పించాలి. రీసెర్చిగైడ్ అభిప్రాయలేఖను జతచేయని రీసెర్చి స్కాలర్ల వ్యాసాలు ప్రచురణకు స్వీకరించబడవు.

- సంపాదకుడు, ఔచిత్యమ్, editor@auchithyam.com.

# ప్రకటన:

## కొన్ని ఆలోచనలు - సాధకబాధకాలు:

ప్రియమైన తెలుగు పరిశోధక మిత్రులరా! "ఔచిత్యమ్" UGC-CARE లిస్టెడ్ జర్నల్లో ప్రచురణకు ఉత్సాహంగా మీ మీ వ్యాసాలు పంపుతున్నందుకు సంతోషంగా ఉంది. ముందుగా అందరికీ ధన్యవాదాలు..శుభాకాంక్షలు!

## పరిశోధకులు ఈ క్రింది విషయాలు దయచేసి గమనించగలరని విజ్ఞప్తి:

1. వ్యాససమర్పణ లింకు ద్వారా unicodeలో type చేసిన వ్యాసాన్ని కాపీ & పేస్ట్ విధానం ద్వారా అడిగిన అంశాల వారీగా submit చేయాలి. లింక్: https://www.auchithyam.com/advanced/latest/submission.php
2. అక్షరదోషాలు, పదాల వాక్యాలమధ్య అక్కరలేని spaceలు లేకుండా చూసుకోవాలి. ఒకవేళ మీ వ్యాసాన్ని "అను" ఫాంట్స్ నుండి "యూనికోడ్" లోకి మార్చినట్లయితే కొన్ని అక్షర దోషాలు దొర్లుతాయి. వాటిని చక్కదిద్దుకోవాలి.
3. వ్యాసంలో విషయానికి తగ్గట్లుగా ఉపశీర్షికలు (సైడ్ హెడ్డింగ్స్) అవసరం.
4. వ్యాసం కనీసం 8-10 పేజీలైనా ఉండాలి.
5. ఎంచుకున్న పరిశోధనాంశం గురించి కవులు, రచయితలు, పూర్వపరిశోధకులు, విమర్శకుల అభిప్రాయాలను ఉల్లేఖాలుగా "ఇన్వర్టెడ్ కామా" ల మధ్య వ్యాసంలో పొందుపరచాలి. వాటికి పాదసూచికలు (ఫుట్ నోట్స్) గాని, లేదా బ్రాకెట్ లోనే - పుస్తకం, రచయిత, ఎంచుకున్న పద్యం/కవిత/సంభాషణ/అభిప్రాయాలున్న పుట సంఖ్య తప్పకుండా చేర్చాలి. నిరాధారంగా ఉండే వ్యాసాలు, ప్రమాణాలు చూపని అంశాలవల్ల ప్రయోజనం ఉండదు. కేవలం ఒకే పుస్తకం నుండి రాయడమో, అసలు ఉల్లేఖాలే లేకుండా అంతా మన అభిప్రాయమే చెప్పడమో పరిశోధన ఉద్దేశం కాదు.
6. ఉల్లేఖాలు 10-20 కనీసం ఉండాలి. వాటన్నింటినీ పూర్తిగా విశ్లేషించాలి కూడా. ఉదా. నవలలో ఒకపేరాను వ్యాసంలో చొప్పిస్తే సరిపోదు. ఆ అంశాన్ని విశ్లేషించాలి కూడా.
7. పరిశోధనవ్యాసంలో వెల్లడైన ఫలితాలను "ముగింపు" అన్న ప్రత్యేకమైన ఉపశీర్షికను పెట్టి విస్తారంగా చర్చించాలి. ఒకటి రెండు వాక్యాలు సరిపోవు.
8. వ్యాసంలో సూచించిన రిఫరెన్స్లకు పాదసూచికలను 1,2,3, అని వరుసగా అంకెలు వేసి, కనీసం 10-20కి తక్కువ లేకుండా రీసెర్చ్ మెథడాలజీ పాటిస్తూ పొందుపరచాలి.
9. ఉపయుక్తగ్రంథసూచి / ఆధారగ్రంథాలు చాలా తక్కువగా ఉంటున్నాయి. పరిశోధనస్థాయికి తగ్గట్టుగా ఆధార గ్రంథాలను కూడా చేర్చాలి. బహుభాషా గ్రంథాలు, రాతప్రతులు, ఇంటర్వ్యూలు మొదలైనవి కూడా చేర్చవచ్చు. ఉపయుక్తగ్రంథసూచి MLA/APA పద్ధతిలో ఉండాలి. రచయిత/ సంపా. పేరు పుస్తకం, ప్రచురణ సంస్థ, ప్రచురణస్థలం, కాలం తప్పకుండా ఉండాలి.
10. గడిచిన కొన్ని మాసాలుగా వస్తున్న వ్యాసాలు ఎంతో అసంతృప్తినిస్తున్నాయి. సమయం కేటాయించలేక 2-3పేజీలు మాత్రమే రాయడమో, సామాన్యమైన, సాధారణమైన అంశాన్ని ఎన్నుకుని పంపడమో, కేవలం ఒక సాహిత్యవ్యాసం-పుస్తకసమీక్షావ్యాసం పంపడమో, ఇంటర్నెట్ నుండి... పుస్తకాల నుండి ఉన్నవి ఉన్నట్లుగా రాసి పంపడమో లాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. దయచేసి ఇలాంటి అశాస్త్రీయ, అనుచితవిషయాలకు లోనుకాకుండా - సప్రమాణంగా, పరిశోధనరంగంలో పదికాలాలు నిలిచే... పదిమందికీ మార్గదర్శకమయ్యే వ్యాసాలను మీ నుండి ఆశిస్తున్నాము.
11. మీరు పరిశోధన వ్యాసాన్ని సమర్పించేకా, 2-4 వారాల సమీక్ష అనంతరం- ప్రచురణకు అవసరమైన మార్పులు తెలియజేస్తున్నాము. ఈ విధంగా 2-3 సార్లు సవరణలు చేసిన తరువాతనే ఆ వ్యాసాన్ని ప్రచురణకు స్వీకరించగలము.
12. మీరు రాసే వ్యాసాన్ని- విషయం వైవిధ్యం, సూటిదనం, బహుగ్రంథావలోకనం, పూర్వపరిశోధక దృక్పథస్పృహ, పరిశోధన విలువలు, సిద్ధాంతవ్యాస రచనాపద్ధతులు మొదలైన అంశాలతో పరిపుష్టం చేయగలరని, అందరూ సహకరించగలరని, తెలుగు వారి పరిశోధన సామర్థ్యాన్ని ప్రపంచవ్యాప్తంచేయగలరని కోరుకుంటూ...

**ఇట్లు**

**- సంపాదకుడు, "ఔచిత్యమ్" UGC-CARE listed JOURNAL, అంతర్జాల తెలుగు పరిశోధన మాసపత్రిక**

# వ్యాస శీర్షిక

**పరిశోధకుని పేరు**

వృత్తి వివరాలు,

పూర్తి చిరునామా.

సెల్: +91 xxxxxxxxxx. email: name@gmail.com

## వ్యాససంగ్రహం - Abstract: (200 పదాలకు మించకుండా)

**1. వ్యాససంగ్రహం:**

1) రెండు-మూడు వాక్యాల పరిచయం, 2) వ్యాసరచన ముఖ్యోద్దేశం, 3) పరిశోధన ఊహా ప్రణాళిక, 4) అనుసరించిన పరిశోధన పద్ధతులు, 5) ఆశించే ఫలితాలతో కూడిన ముగింపు

**2. Keywords: [కనీసం 5 పదాలు]** (ఉదా: భాష, సాహిత్యం, ప్రక్రియలు, శతకం, నీతులు, విశ్లేషణ, అనువాదం, కవిపేరు, పాత్రచిత్రణ.)

## పూర్తి పరిశోధనవ్యాసం (కనీసం 8-10 పేజీలకు తగ్గకుండా)

**1. ఉపోద్ఘాతం:** ఒకటి లేదా రెండు పేరాలలో పరిశోధన వ్యాస ముఖ్య ఉద్దేశాన్ని ఉపోద్ఘాతంగా పేర్కొనాలి. కవి/రచయిత పరిచయం, పరిశోధనాంశానికి సంబంధించిన పరిచయవాక్యాలను వ్రాయవచ్చును. పూర్వపరిశోధనలకు సంబంధించిన అంశాలను సంక్షిప్తంగా చర్చించవచ్చును.

**2. విషయం:**

- పరిశోధనవిలువలుండాలి. సొంతంగా రాసినదై ఉండాలి. యథాతథంగా పుస్తకాలు, ఇంటర్నెట్ నుండి గ్రహించకూడదు.
- కొన్ని విభాగాలుగా విభజించుకుని, ఆయా విభాగాలకు అనుగుణమైన ఉపశీర్షికలు (సైడ్ హెడ్డింగ్స్) పొందుపరచాలి.
- ఎంచుకున్న పరిశోధన సామగ్రి (పుస్తకాల) నుండి పద్యం, కవిత, గేయం, కీర్తన, కథ, నవల, నాటకభాగాలు మొదలైన ఉల్లేఖాలను (references) అనుకరణ చిహ్నాల (“ ”) తో తప్పక ఉటంకించాలి. ఈ ఉటంకింపుల ప్రక్కనే బ్రాకెట్లో తప్పకుండా వాటికి తగిన సూచికలను సంక్షిప్తాక్షరాలలో పొందుపరచాలి. (ఉదా. ఆం.మ.భార.ఆది. ఆశ్వా. 3 ప. 112)
- పేర్కొన్న ప్రతి పద్యం, కవిత, గేయ, వచన భాగాలను చక్కగా, పరిశోధన ధ్యేయం దృష్ట్యా విశ్లేషించాలి.

**3. ముగింపు:** పరిశోధనలో వెలువడిన ఫలితాలను విశ్లేషణాత్మకంగా ‘ముగింపు’ అన్న శీర్షిక క్రింద పేర్కొనాలి. కవి ఆత్మీయత, శైలి, ఆకర్షణీయాంశాలు, వెలువడిన క్రొత్త విషయాలు, రచన సామాజిక ప్రయోజనం, భాషాసాహిత్యాలకు పరిపుష్టిని చేకూర్చే కావ్య, వ్యాకరణ, అలంకారాది అంశాలు, ప్రత్యేకతలు మొదలైనవి రెండు-మూడు పేరాలుగా ముగింపులో పేర్కొనవచ్చు.

**4. పాదసూచికలు:** వ్యాసంలో “” చిహ్నాల మధ్య పేర్కొన్న ఉల్లేఖాలకు - రచయిత పేరు, గ్రంథం, పుట సంఖ్యలను - పక్కనే బ్రాకెట్లలో పేర్కొనవచ్చు **లేదా** ముగింపు తరువాత పాదసూచికల్లో 1,2,3... అని వరుసగా పొందుపరచాలి.

**5. ఉపయుక్తగ్రంథసూచి:** ముగింపు తరువాత **ఆధారగ్రంథాలన్నింటికీ** ఉపయుక్తగ్రంథసూచిని తప్పక పొందుపరచాలి. **(రచయితపేరు, ఇంటిపేరు. (ప్రచురణ సంవత్సరం). గ్రంథం పేరు, ప్రచురణసంస్థ, ప్రచురణ స్థలం.)** సంకలనగ్రంథాలకు సంపాదకుడి పేరు పేర్కొనాలి. పత్రికావ్యాసాలు, బ్లాగ్, వెబ్సైట్లకు పూర్తివివరాలు తెలపాలి.

ఉదా: 1. కృష్ణదేశికాచార్యులు, తిరుమల. (2013). *కావ్యనందనం*, రెండవసంపుటం, పాలపిట్ట బుక్స్, హైదరాబాదు.

2. నారాయణరెడ్డి, సి. (2001). *ఆధునికాంధ్ర కవిత్వము, సంప్రదాయములు; ప్రయోగములు*, విశ్వంభర విజయ్ పబ్లికేషన్స్, హైదరాబాద్.

$$$